
ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యుద్ధం
JAYABHERIDAILY.COM
26-01-2025
ఆదివారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 133 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి



# విశాఖలో ఐటీ గేమ్ ఛేంజర్‌గా మారబోతోంది

## దావోస్ పర్యటన విశేషాలను వెల్లడించిన చంద్రబాబు


**దావోస్‌కు వెళ్లి వచ్చాక అక్కడి అంశాలను ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని.. సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 1995లో ఐటీ రంగం, 2025లో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కీలక రంగాలుగా మారాయని వివరించారు. ధ్వంసం అయిన ఏపీ బ్రాండ్‌ను మళ్లీ ప్రమోట్ చేస్తున్నానని చెప్పారు.**

దావోస్ పర్యటన వివరాలను ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. 1995 నుంచి దావోస్‌కు వెళ్లడం ప్రారంభించానని చెప్పారు. మొదట్లో ఏ హైదరాబాద్ అని అడిగారని.. బిల్‌గేట్స్ కూడా ఏపీ కోసం ప్రమోట్ చేస్తున్నారా అని అడిగారని వివరించారు. ముఖ్యమంత్రులుగా తన తరువాత కర్ణాటక నుంచి ఎస్ఎం కృష్ణ వచ్చారన్న చంద్రబాబు.. ధ్వంసం అయిన ఏపీ బ్రాండ్‌ను మళ్లీ ప్రమోట్ చేస్తున్నానని వ్యాఖ్యానించారు.

'దావోస్‌లో మొత్తం 27 సమావేశాల్లో పాల్గొన్నాను. కంట్రీ స్ట్రాటజిక్ డయలాగ్ అనే అంశంపై మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రుల పాల్గొన్నాం. గ్రీన్ ఎనర్జీ గ్రీన్ హైడ్రోజన్ మాన్యుఫాక్చరింగ్ అనే అంశంపై సదస్సు జరిగింది. ఏపీ పెట్రో కెమికల్ హబ్, బ్లూ ఓషన్ ఎకానమీ అనే అంశాల గురించి విస్తృతంగా చర్చించాం. సుస్థిరాభివృద్ధి, లక్ష్యాల సాధన, ప్రకృతి వ్యవసాయంపై చర్చించాం. లోకేష్ 35 సమావేశాలు, 5 రౌండ్ టేబుల్ సమావేశాలకు హాజరయ్యారు' అని చంద్రబాబు వివరించారు. 'మొత్తం మీద ఏపీనీ మళ్లీ ప్రపంచ పటంపైన పెట్టడం మా లక్ష్యం. 1995లో ఐటీ రంగం, ఇప్పుడు 2025లో ఆర్టిఫీషియల్

...మిగతాది 2 లో

# నేటి నుంచే 4 పథకాలకు శ్రీకారం




**రాష్ట్రంలో నాలుగు ముఖ్యమైన పథకాలు పట్టాలెక్కనున్నాయి. ఇవాళ రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల పథకాలను ప్రభుత్వం లాంచనంగా ప్రారంభించబోతుంది. ప్రతి మండలంలోని ఒక గ్రామంలో ఈ పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేయనున్నారు. ఇవాళ్టి నుంచే రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు స్కీమ్ లు లాంచనంగా ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాట్లు సిద్ధం చేసింది. ప్రతి మండలంలోని ఒక గ్రామంలో ఈ పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేయనున్నారు. రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల్లో ఫిబ్రవరి నుంచి మార్చి వరకు అమలు చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇవాళ 606 గ్రామాల్లో లాంఛనంగా ఈ నాలుగు స్కీంలకు శ్రీకారం చుట్టనున్నారు. మిగిలిన ప్రాంతాల్లో ఫిబ్రవరి నుంచి మార్చి వరకు అమలు చేస్తారు. నారాయణపేట జిల్లాలోని చంద్రవంచలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని... ఈ స్కీమ్ లను ప్రారంభిస్తారు. ఈ మేరకు ప్రభుత్వం ఏర్పాట్లను సిద్ధం చేసింది.**

## 4 పథకాల ముఖ్యమైన వివరాలు

తెలంగాణ ప్రభుత్వం కీలకమైన నాలుగు పథకాలను ఆదివారం నుంచి పట్టాలెక్కించనుంది. ఇందులో రైతు భరోసా, ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల స్కీమ్ ఉన్నాయి. జనవరి 26వ తేదీన ఈ నాలుగు పథకాలను ప్రభుత్వం లాంచనంగా ప్రారంభించబోతుంది. ప్రతి మండలంలోని ఒక గ్రామంలో ఈ పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేయనున్నారు.


లక్షల్లో దరఖాస్తులు రావటంతో పాటు కొత్తగా కూడా చాలా మంది దరఖాస్తు చేసుకోవటంతో ఒకేసారి లబ్ధిదారులను గుర్తించటం ఇబ్బందిగా మారుతుందని ప్రభుత్వం భావించింది. లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేసింది.

ఈ నాలుగు పథకాలను ఇవాళ ప్రతి మండలంలోని ఒక గ్రామంలో నూరు శాతం అమలు చేయనుంది. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు నేటి నుంచి రైతు భరోసా అందజేయనుంది. ఎకరాకు రూ. 6వేల పంట పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. భూమిలేని నిరుపేదలకూ, ఉపాధి హామీ పథకంలో 20 రోజులపాటు పనిచేసిన వారందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందజేయనున్నారు. ఈ స్కీమ్ కింద ఏడాకి రూ. 12వేలు ఇస్తారు. అర్హత ఉన్న వారిలో అసలైన వారికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తారు. మరోవైపు కొత్త రేషన్ కార్డుల ప్రక్రియను కూడా ప్రారంభింస్తారు. ఎంపిక చేసిన గ్రామాలలో ఇవాళ మధ్యాహ్నం ఒంటి గంటకు 4 పథకాలను అధికారికంగా ప్రారంభింస్తారు. మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగుతుంది.

4 నూతన పథకాల లాంచింగ్ లో అర్హులు మాత్రమే జాబితాలో ఉండేలా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశాలు ఇచ్చారు. నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణం లో జరగాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ప్రారంభ కార్యక్రమానికి ప్రతి గ్రామంలో మంచి ఆడియో వీడియో ఏర్పాట్లు చేయనున్నారు. ముందస్తుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని ప్రతి గ్రామంలో ప్రదర్శించాలని సీఎస్ ఆదేశాలు ఇచ్చారు.

# పద్మ పురస్కారాలను ప్రకటించిన కేంద్రం

## ఏడుగురికి పద్మవిభూషణ్.. 19 మందికి పద్మభూషణ్



76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పద్మ పురస్కారాలను కేంద్రం ప్రకటించింది. 2025 సంవత్సరానికి గానూ ఏడుగురికి పద్మవిభూషణ్, 19 మందికి పద్మభూషణ్, 113 మంది పద్మశ్రీ ప్రకటించారు. మొత్తంగా ఈ సంవత్సరం 139 మందికి పద్మ అవార్డులు లభించాయి.

**పద్మ విభూషణ్**

పద్మ విభూషణ్ పొందిన ప్రముఖుల్లో తెలంగాణ నుంచి ప్రముఖ వైద్యుడు దువ్వూరు నాగేశ్వర్ రెడ్డి ఉన్నారు. ఇంకా, జస్టిస్ (రిటైర్డ్) జగదీష్‌సింగ్ (చండీగఢ్), కుముదిని రజనీకాంత్ లఖియా (గుజరాత్), లక్ష్మీనారాయణ సుబ్రమణ్యం (కళలు, కర్నాటక), M. T. వాసుదేవన్ నాయర్ (మరణానంతరం), (సాహిత్యం విద్య కేరళ), ఒసాము సుజుకి (మరణానంతరం) (వాణిజ్యం, పరిశ్రమ, జపాన్), శారదా సిన్హా (మరణానంతరం) (కళ బీహార్) లకు కూడా పద్మ విభూషణ్ లభించింది.

**పద్మభూషణ్**

ప్రతిష్టాత్మక పద్మభూషణ్ పురస్కారం పొందిన ప్రముఖుల్లో ఆంధ్ర ప్రదేశ్ నుంచి ప్రముఖ నటుడు, రాజకీయ నాయకుడు నందమూరి బాలకృష్ణ ఉన్నారు. మొత్తం 19 మందికి పద్మభూషణ్ ప్రకటించారు. బీహార్ మాజీ డిప్యూటీ సీఎం సుశీల్ మోదీ, ఆర్థికవేత్త బిబేక్ దేబ్రాయ్, గజల్ గాయకుడు పంకజ్ ఉధాస్ లకు మరణానంతరం పద్మభూషణ్ లభించింది.

**పద్మశ్రీ**

వివిధ రంగాలలో విశేష కృషి చేసిన 113 మందికి పద్మశ్రీ లభించింది. పురుషాధిక్య రంగంలో వందలాది మంది మహిళలకు శిక్షణ ఇవ్వడం ద్వారా లింగ వివక్షను అధిగమించిన పశ్చిమ బెంగాల్ కు చెందిన 57 ఏళ్ల ధక్ క్రీడాకారుడు గోకుల్ చంద్ర డే కూడా అవార్డు గ్రహీతల్లో ఉన్నారు.

**పద్మశ్రీ పొందిన ప్రముఖులు**

గోవాకు చెందిన 100 ఏళ్ల స్వాతంత్ర్య సమరయోధురాలు లిబియా లోబో సర్దేశాయ్, పశ్చిమ బెంగాల్ కు చెందిన ధక్ క్రీడాకారుడు గోకుల్ చంద్ర దాస్ కు పద్మ శ్రీ ప్రకటించారు.

కువైట్ కు చెందిన యోగా అభ్యాసకుడు షేక్ ఏజే అల్ సబా, ఉత్తరాఖండ్ కు చెందిన ట్రావెల్ బ్లాగర్ దంపతులు హ్యూ, కొలీన్ గాంట్జర్ లకు పద్మశ్రీ లభించింది.

పుదుచ్చేరికి చెందిన నాగాలాండ్ పండ్ల రైతు ఎల్.హంగ్, వాయిద్యకారుడు పి.దత్తనమూర్తికి కూడా పద్మశ్రీ లభించింది.

మధ్యప్రదేశ్ కు చెందిన సామాజిక పారిశ్రామికవేత్త సల్లీ హోల్కర్, మరాఠీ రచయిత మారుతి భుజంగరావు చిట్టంపల్లిలకు పద్మశ్రీ లభించింది.

రాజస్తాన్ కు చెందిన భజన్ సింగర్ బతుల్ బేగం కు కూడా పద్మ శ్రీ లభించింది. బాలిక విద్య కోసం ఆమె విశేష కృషి చేశారు. దినమలార్ ప్రచురణకర్త లక్ష్మీపతి రామసుబ్బయ్యర్ కు సాహిత్యం, విద్య, జర్నలిజం విభాగాల్లో పద్మశ్రీ పురస్కారం లభించింది.

**పద్మ అవార్డులు అంటే ఏమిటి?**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏటా ప్రకటించే అత్యున్నత పౌర పురస్కారాల్లో పద్మ అవార్డులు ఒకటి. పద్మవిభూషణ్ (అసాధారణ, విశిష్ట సేవలకు), పద్మభూషణ్ (ఉన్నత శ్రేణి విశిష్ట సేవ), పద్మశ్రీ (విశిష్ట సేవ) అనే మూడు కేటగిరీల్లో ఈ అవార్డులను అందజేస్తారు. ప్రజాసేవలో భాగస్వామ్యం ఉన్న అన్ని రంగాల్లో సాధించిన విజయాలను గుర్తించడానికి ఈ అవార్డు దోహదపడుతుంది. ప్రతి సంవత్సరం ప్రధానమంత్రి ఏర్పాటు చేసే పద్మ అవార్డుల కమిటీ చేసిన సిఫార్సుల మేరకు పద్మ అవార్డులను ప్రదానం చేస్తారు.

# కొండెక్కుతున్న చదువులు



2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## విశాఖలో ఐటీ గేమ్ ఛేంజర్‌గా మారబోతోంది

ఇంటెలిజెన్స్ కీలక రంగాలుగా మారాయి. గతంలో నైపుణ్యం కోసం ఐటీతో పాటు ఇంగ్లీష్ కూడా నేర్పించాం. మన వాళ్లు ఉద్యోగాలు పొందటం కాదు.. ఉద్యోగాలు ఇచ్చే స్థాయిలో ఉండాలని ప్రయత్నాలు చేస్తున్నాం. ఇప్పుడు మన వాళ్లు 25 శాతం మేర యూరప్‌లో ఉన్నారు' అని చంద్రబాబు వెల్లడించారు.

'ఇపుడు ప్రపంచ వ్యాప్తంగా 100 దేశాల్లో తెలుగువారు ఉన్నారు. అప్పుడు చేసిన విజన్ కారణం గానే ఇది సాధ్యమైంది. భారత పరిశ్రమల సమాఖ్యతో కలిసి గ్లోబల్ లీడర్ షిప్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నాం. పరిశ్రమల సహకారం కూడా తీసుకుంటాం. 2047 నాటికి అత్యంత ప్రభావితమైన వ్యక్తులుగా తెలుగు వారు ఉంటారు. అమరావతి తోపాటు ఇతర ప్రాంతాలు, దేశాల్లో కూడా గ్లోబల్ లీడర్ షిప్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం' అని చంద్రబాబు వివరించారు.

'వచ్చే కాలానికి ప్రపంచానికి అన్ని సేవలు ఇవ్వగలిగే స్థాయికి ఏపీ వస్తుందని ఊహిస్తున్నా. దావోస్ వెళ్లి ఎన్ని డబ్బులు తెచ్చారు, ఎన్ని ఒప్పందాలు చేసుకున్నారని దుష్ప్రచారం చేస్తున్నారు. దావోస్ అనేది ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కార్పొరేట్ కంపెనీలు, వివిధ దేశాల ప్రతినిధులు వచ్చే ఓ సమావేశ కేంద్రం. మూడు రోజుల్లో అందరినీ ఒకే చోట కలిసే అవకాశం ఉంది. ప్రపంచంలో వచ్చే ఆధునిక ఆలోచనలు, ట్రెండ్స్ తెలుసుకునే అవకాశం ఉంటుంది. మొత్తంగా నెట్వర్కింగ్ చేసుకునే అవకాశం ఉంటుంది' అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

'ఈసారి గ్రీన్ ఎనర్జీ గ్రీన్ హైడ్రోజన్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అనేవి కీలకమైన అంశాలుగా మారాయి. ఏపీలో 10 పోర్టులు ఉన్నాయి. వాటిని ఇప్పటి వరకూ మనం సక్రమంగా వినియోగించుకోలేక పోతున్నాం. మన వద్ద ఉన్న వనరులు, ఉత్పత్తులను సరిగ్గా ఇతర ప్రాంతాలకు, దేశాలకు ఎగుమతి చేయలేక పోతున్నాం. కొన్ని చిన్న దేశాలు చక్కగా వాటిని వర్గీకరించి.. పోర్టుల ద్వారా ఎగుమతి చేస్తున్నాయి' అని చంద్రబాబు వివరించారు.

'ఇపుడు ప్రపంచ ఆర్థిక ఫోరం గ్రీన్ ఎనర్జీని ప్రమోట్ చేస్తోంది. అమరావతి తోపాటు రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీకి ఉన్న అవకాశాలు వివరించాం. సమీప కాలంలోనే భారత్‌కు ప్రపంచ వ్యాప్తంగా స్వర్ణయుగం రాబోతోంది. యువ భారత్ అనేది మనకు ఉన్న అద్భుతమైన అవకాశం. జీడీపీ వృద్ధి రేటులో కూడా సుదీర్ఘ కాలం భారత్ అగ్రస్థానంలో ఉండబోతోంది. ప్రపంచ వ్యాప్తంగా మోస్ట్ యాక్సెప్టబుల్ పర్సన్స్ ఇండియన్స్' అని చంద్రబాబు స్పష్టం చేశారు.

'రామాయపట్నంలో పెట్రో కెమికల్ కాంప్లెక్స్ బీపీసీఎల్ ఏర్పాటు చేయబోతోంది. రూ.96 వేల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. రూ.1.35 లక్షల కోట్లతో అనకాపల్లి దగ్గర స్టీల్ ప్లాంట్ వస్తోంది. రూ.1.87 లక్షల కోట్లతో ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయబోతోంది. గ్రీన్ అమ్మోనియా కూడా కాకినాడ నుంచి ఎగుమతి చేయబోతున్నాం. రూ.10 లక్షల కోట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి కి పెట్టుబడులు వస్తున్నాయి' అని సీఎం వెల్లడించారు.

'విశాఖలో ఐటీ ఒక గేమ్ ఛేంజర్‌గా మారబోతోంది. టీసీఎస్ కూడా అక్కడ యూనిట్ ఏర్పాటు చేస్తోంది. భవిష్యత్ అంతా పర్యాటకానిదే. టాటా గ్రూప్ 200 వరకూ గదులు నిర్మించేందుకు ముందుకు వచ్చింది. అమరావతిలో పనులు ప్రారంభం కానున్నాయి. విద్య, వైద్యం, ఇన్‌ఫ్రా రంగాలు కీలకంగా మారనున్నాయి. పోలవరంలో కూడా కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణంతో పనులు ఊపందుకున్నాయి. 2027 డిసెంబర్ నాటికి పనులు పూర్తి చేసి నీళ్లు ఇస్తాం. విధ్వంసం చేసిన వ్యక్తులు ఇంకా గొంతు చించుకుంటున్నారు' అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.




## మారుతున్న గుజరాత్...

**గాంధీనగర్, జనవరి 25:**

ప్రధాని మోదీ ఆలోచనలకు అనుగుణంగా మారుతున్న గుజరాత్ రూపురేఖలు బహుళ జోన్‌లు ఉన్నాయి. బ్లాక్ 1: గేమ్స్ జోన్ , బ్లాక్ 2: అంకితమైన పికిల్ బాల్ కోర్టు, బ్లాక్ 3: బాక్స్ క్రికెట్ సౌకర్యాలు, బ్లాక్ 4: బాస్కెట్‌బాల్ కోర్టు, బ్లాక్ 5: ఫుడ్ జోన్, అలాగే రెండు పార్కింగ్ బ్లాక్‌లు ఏర్పాటు చేసింది అహ్మదాబాద్ మునిసిపల్ కార్పొరేషన్. అహ్మదాబాద్‌లో మరో 10, సూరత్‌లో 2, వడోదరలో 4, రాజ్‌కోట్‌లో 2 మరియు గాంధీనగర్ మహానగర్ పాలికాలోని 2 వంతెనలను ఈ చొరవ కింద ఇదే విధంగా మార్చనున్నారు.పట్టణ స్థలాల సామర్థ్యాన్ని పెంచాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక నిర్ణయం తీసుకున్నారు. బ్రిడ్జి కింద నిరుపయోగంగా ఉన్న ప్రాంతాలను క్రీడా కేంద్రాలుగా మార్చాలని ప్రధానిమోదీ సూచించారు. ప్రధాని మోదీ సూచనల మేరకు గుజరాత్ ప్రభుత్వం వంతెనల కింద ఉపయోగించని ప్రాంతాలను క్రీడా కేంద్రాలుగా మారుస్తోంది. ప్రజా స్థలాలను పునరుజ్జీవింపజేయడానికి, ఆరోగ్యం, ప్రజా శ్రేయస్సు, సంస్కృతిని పెంపొందించడానికి గుజరాత్ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది.ఇటీవల గుజరాత్ పర్యటనలో, ప్రధాని మోదీ ఫ్లై ఓవర్ బ్రిడ్జిల కింద ప్రాంతాన్ని సముచితంగా ఉపయోగించుకోవాలని గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వానికి చూసించారు. తద్వారా యువత క్రీడలలో పాల్గొనేందుకు, వృద్ధులు తమ సమయాన్ని గడిపేందుకు, ఆహార దుకాణాలు ఏర్పాటు చేసుకోవడానికి, ఎలాగే ఎందరికో ఉపాధి లభిస్తుంది.కొన్ని బ్లాక్‌లను పార్కింగ్ కోసం కేటాయించాలని, స్టాళ్ల ద్వారా స్థానిక ఆహారాన్ని ప్రోత్సహించాలని గుజరాత్ ప్రభుత్వం నిర్ణయించింది.కొన్ని బ్లాక్‌లను పార్కింగ్ కోసం కేటాయించాలని, స్టాళ్ల ద్వారా స్థానిక ఆహారాన్ని ప్రోత్సహించాలని గుజరాత్ ప్రభుత్వం నిర్ణయించింది. ఇలా ఏర్పాటు చేసే స్టాళ్లలో స్వయం సహాయక బృందాల ద్వారా మహిళలకు ఎక్కువ ఉపాధి కల్పించాలని ప్రధాని మోదీ సూచించారు. పిల్లలు క్రీడలలో పాల్గొనడానికి, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండటానికి ఈ సౌకర్యాలు సహాయపడాలని ప్రధాని అభిప్రాయపడ్డారు. మోదీ ఆలోచనలకు అనుగుణంగా అండర్‌బ్రిడ్జ్ స్థలాలను శక్తివంతమైన క్రీడా కేంద్రాలుగా మార్చేంది అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్. ఖాళీ స్థలాలను వినూత్న అవసరాలకు ఉపయోగించారు. అహ్మదాబాద్‌లోని నార్త్‌వెస్ట్ జోన్‌లోని గోటా వార్డ్‌లోని సిఐఎంఎస్ రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద హోంమంత్రి అమిత్ షా అలాంటి ఒక సదుపాయాన్ని ప్రారంభించారు.అహ్మదాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ రూ. 3.50 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన నార్త్‌వెస్ట్ జోన్‌లోని గోటా వార్డ్‌లోని సిఐఎంఎస్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్ సైన్స్ సిటీ వైపు కొత్తగా నిర్మించిన స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రారంభించారు. అనంతరం ప్రముఖులు క్రీడా ప్రాంగణంలో వివిధ విభాగాలను సందర్శించారు. అహ్మదాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ద్వారా ఇస్కాన్ నుండి పక్వాన్ వరకు విస్తరించి ఉన్న రాబోయే ప్రతిష్టాత్మక రహదారి ప్రాజెక్ట్‌పై ప్రదర్శనను కేంద్ర హోం మంత్రి పరిశీలించారు.

# కొండెక్కుతున్న చదువులు

**దేశ విద్యావ్యవస్థకు సంబంధించి ఒక షాకింగ్ రిపోర్ట్ బయటకు వచ్చింది. విద్యా మంత్రిత్వ శాఖ యూడైస్ ప్లస్ నివేదిక 202324 పాఠశాలల కొరతను భారీగా నమోదు చేసింది. దేశవ్యాప్తంగా అడ్మిషన్ల సంఖ్య 37 లక్షల తగ్గుదల ఉంది. 202324 సంవత్సరంలో ఇంత తగ్గుదల సంభవించినప్పుడు ఏ సంవత్సరంలో గరిష్ట ప్రవేశాలు జరిగాయి. అసలు ఈ సారి ఎందుకు ఇంత పెద్ద మొత్తంలో అడ్మిషన్లు తగ్గాయో చూద్దాందేశంలో విద్యార్థుల సంఖ్య తగ్గడం విద్యా రంగానికి పెద్ద సవాలుగా మారుతోంది.**



యూడైస్ ప్లస్ నివేదిక 2023, 24 నివేదిక వివిధ సామాజిక, ఆర్థిక కారణాలను హైలైట్ చేసింది. డేటా ప్రకారం, 2022, 23లో విద్యార్థుల సంఖ్య 25.17 కోట్లుగా ఉండగా, 2023, 24 నాటికి అది 24.80 కోట్లకు తగ్గింది. అంటే ఒక సంవత్సరంలో పాఠశాలల్లో ప్రవేశం పొందే విద్యార్థుల సంఖ్య 37 లక్షలు తగ్గింది.గణాంకాల ప్రకారం, పాఠశాలల్లో ప్రవేశం పొందే బాలురు, బాలికల సంఖ్య తక్కువగా ఉంది. నివేదిక ప్రకారం, 2023, 24లో అడ్మిషన్ తీసుకునే విద్యార్థులలో 21 లక్షల మంది అబ్బాయిలు, 16 లక్షల మంది అమ్మాయిలు తగ్గారు. అందులో మైనారిటీ విద్యార్థులు దాదాపు 20 శాతం, ఇందులో 79.6 శాతం ముస్లింలు, 10 శాతం క్రైస్తవులు, 6.9 శాతం సిక్కులు, 2.2 శాతం బౌద్ధులు, 1.3 శాతం జైనులు, 0.1 శాతం పార్సీలు ఉన్నారు.2023 సంవత్సరం నివేదిక విద్యార్థుల ప్రవేశం పరంగా మెరుగ్గా ఉంది. ఆ సంవత్సరం నివేదిక ప్రకారం భారతీయ గ్రామాల్లో 98.4శాతం మంది పిల్లలు పాఠశాలకు వెళ్తున్నారు. 2018లో ఈ సంఖ్య 97.2శాతం. ఆ సంవత్సరం నివేదిక ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశం పొందే విద్యార్థుల సంఖ్య తగ్గింది. అదే సమయంలో, ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెరిగింది.కరోనా మహమ్మారి సమయంలో విద్య నాణ్యత క్షీణించిందని నివేదికలు సూచిస్తున్నాయి. వార్షిక విద్యా స్థితి నివేదిక 2022 ప్రకారం, ఆ సమయంలో ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో దాదాపు 31శాతం మంది పిల్లలు ప్రైవేట్ ట్యూషన్‌పై ఆధారపడి ఉన్నారు. ఈ విషయంలో బీహార్ ముందంజలో ఉంది, ఇక్కడ 71.5శాతం, పశ్చిమ బెంగాల్‌లో 74శాతం మంది పిల్లలు ట్యూషన్‌పై ఆధారపడి ఉన్నారు. అయితే, ఈ గణాంకాలు ఆ సమయంలో 616 జిల్లాల్లోని 19,060 గ్రామాల్లో 7 లక్షల మంది పిల్లలపై నిర్వహించిన సర్వే ఫలితాలు ఇవి.విద్యా హక్కు చట్టం 2009లోని సెక్షన్ 16 ప్రకారం ప్రాథమికోన్నత పాఠశాల స్థాయిలో 8వ తరగతి వరకు ఏ విద్యార్థినీ కూడా అదే తరగతిలో మళ్ళీ కొనసాగించేందుకు లేదా పాఠశాల నుంచి తొలగించేందుకు వీలులేదు. దీనినే నో డిటెన్షన్ విధానం అంటారు. పరీక్షలలో ఉత్తీర్ణతతో సంబంధం లేకుండా విద్యార్థులు పై తరగతులకు వెడతారు. ప్రాథమిక స్థాయిలో పిల్లల ఎన్‌రోల్‌మెంట్ పెంచడం, ఆహ్లాదకరమైన అభ్యసనం, పరీక్షల పట్ల భయం తగ్గించడం, డ్రాప్ ఔట్స్ కాకుండా చూడటం నో డిటెన్షన్ పాలసీ ప్రధాన లక్ష్యాలు.అయితే ఈ విధానం వల్ల ఆశించిన ఫలితాలు రావడం లేదని నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే, అసెర్ నివేదికలు తేలుస్తున్నాయి. విద్యార్థులలో అభ్యసన పట్ల శ్రద్ధ తగ్గిందని, ఫలితాలకు ప్రాధాన్యత లేకపోవడం వల్ల ఉపాధ్యాయులు బోధనపై దృష్టి సారించడం లేదని విమర్శకుల వాదన. అదే విధంగా 9, 10 తరగతుల్లో డ్రాప్ ఔట్స్ అధికం అవుతున్నాయని వీరి విమర్శ. ప్రాథమిక స్థాయిలో 100 శాతం ఎన్‌రోల్‌మెంట్ ఉండగా, 9, 10 తరగతుల్లో డ్రాప్ ఔట్ శాతం 17గా ఉండటం గమనార్హం.నో డిటెన్షన్ విధానం వల్ల అభ్యసన సామర్థ్యాలు తగ్గుతున్నాయని, దానిని మార్చవలసిందిగా వివిధ రాష్ట్ర ప్రభుత్వాల నుంచి విజ్ఞప్తులు అందాయి. దేశంలో 23 రాష్ట్రాలు డిటెన్షన్ విధానాన్ని తీసుకురావాలని ప్రతిపాదించాయి. 2018లో విద్యా హక్కు చట్టానికి సవరణలు తెచ్చాక 16 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లో డిటెన్షన్ విధానం అమలులోకి వచ్చింది. అయితే ఉభయ తెలుగు రాష్ట్రాలు నో డిటెన్షన్ విధానమే కొనసాగిస్తున్నాయి. నూతన విధానం ప్రకారం 5, 8వ తరగతి విద్యార్థులు సంవత్సరాంతంలో నిర్వహించే పరీక్షల్లో ఖచ్చితంగా ఉత్తీర్ణులు కావాలి. ఉత్తీర్ణత సాధించని వారికి రెండు నెలల పాటు శిక్షణ అందించి, మళ్ళీ పరీక్ష నిర్వహిస్తారు. ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. రెండవసారి కూడా ఉత్తీర్ణత సాధించకుంటే అదే తరగతిలో కొనసాగిస్తారు. 8వ తరగతి పూర్తి చేయకుండా ఏ విద్యార్థినీ బడిలో నుంచి తొలగించరాదని కేంద్ర ప్రభుత్వం గెజిట్‌లో పేర్కొంది. అందరికీ విద్య అందాలి, అదే సమయంలో విద్యార్థులు ఆశించిన సామర్థ్యాలు పొందేందుకు నూతన విధానం దోహదపడుతుందని, అభ్యసనలో వెనుకబడిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించేందుకు ఈ విధానం ఉపయుక్తంగా ఉంటుందని కేంద్రం వాదన.కానీ డిటెన్షన్ విధానం తిరోగాత్మక చర్యగా విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులు ప్రాథమిక విద్యకు కూడా దూరమయ్యే అవకాశాలు ఉన్నాయని విద్యాహక్కు చట్టం ఉద్యమకారులు వాదిస్తున్నారు. డిటెన్షన్ విధానం వల్ల పిల్లల్లో పరీక్షల పట్ల భయం పెరిగే అవకాశం ఉంది. ఫెయిల్ అయిన విద్యార్థులు బడికి దూరమయ్యే ప్రమాదం ఉంది. వారిలో న్యూనతాభావం ఏర్పడుతుంది. మళ్ళీ అదే తరగతి చదవాల్సి రావటం వారిలో నిరాసక్తతను పెంచుతుంది. బాలకార్మికులు పెరిగే ప్రమాదం ఉంది. డిటెన్షన్‌ను అధిగమించేందుకు పరీక్షలలో అనైతిక విధానాలకు పాల్పడే అవకాశం ఉంది. ప్రాథమిక స్థాయిలో ఆహ్లాదంగా జరగాల్సిన అభ్యసనం ఆందోళనాయుతంగా ఉంటుంది. డిటెన్షన్ విద్యావిధానం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులపై, మొదటి తరం అభ్యాసకులపై తీవ్ర ప్రభావం చూపుతుందని నిపుణుల అభిప్రాయం.నో డిటెన్షన్ విధానంలో ఉన్న లోపాలను అధిగమించేందుకు విద్యావ్యవస్థలో అవసరమైన మార్పులు తీసుకురావాలి. విద్యార్థుల అభ్యసనం, ఉపాధ్యాయుల బోధన అభివృద్ధిచెందేందుకు పర్యవేక్షణ ఉండాలి. అభ్యసనలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి. పరీక్షా విధానంలో సంస్కరణలు తీసుకురావాలి. నేర్చుకోవడానికి ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు ప్రోత్సాహం అందించకుండా, డిటెన్షన్ ద్వారా అవరోధాలు సృష్టించడం వారిని శాశ్వతంగా విద్యకు దూరం చేస్తుంది. అందుకని డిటెన్షన్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం పునఃసమీక్షించాలి.

# అరకొర పనులతో సరిపెడుతున్న అధికారులు

- బూదరాళ్ల పంచాయతీలో వలసలను నివారించలేని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం

**జయభేరి, జనవరి 25 :**



అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం లో మారుమూల బూదరాళ్ల యు.చిడిపాలెం,మఠం భీమవరం పంచాయతీలలో వివిధ గ్రామాల నుంచి గిరిజనులు వలస బాట పట్టారు. అతివృష్టి అనావృష్టి కారణంగా వ్యవసాయం గిట్టుబాటు కాక పంటలు లేక పొట్ట చేత పట్టుకుని కుటుంబాలను ఇళ్ల వద్ద విడిచిపెట్టి మైదాన ప్రాంతాలకు వలస వెళుతున్న గిరిజనం, వలసలను నిలువరించాలనే ఉద్దేశంతో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్నప్పటికీ స్థానికంగా ఉన్న సిబ్బంది సకాలంలో పనులు కల్పించలేకపోవడం అరకొర పనులతోనే సరిపెట్టడం పనులు చేసిన వెంటనే డబ్బులు జమ చేయకపోవడం తదితర కారణాలతో వలసలు పోతున్న గిరిజనులు ఇటీవల కాలంలో బాలరేవులు గ్రామం నుంచి తుని పరిసర ప్రాంతాలకు పని నిమిత్తం వెళ్లిన పిట్టల పరమేశు అనే గిరిజనుడు రోడ్డు ప్రమాదానికి గురై తిరిగిరాని లోకాలకి చేరుకోవడం కుటుంబానికి తీరని విషాదం మిగిల్చిన దాఖలాలు అనేక సందర్భాల్లో పనులు నిమిత్తం వెళ్లినవారు మరణించడం తమ కుటుంబాలకు తీరని నష్టం గా భావించవచ్చు. వలసల నిమిత్తం హైదరాబాదు, విజయవాడ, రాజమండ్రి, తుని, అనకాపల్లి నగరాలకు వెళ్లిన గిరిజనులు కొంతమంది దళారుల చేతిలో మోసపోవడం కష్టానికి ప్రతిఫలం దక్కకపోవడం వట్టి స్నేహితులతో అతి కష్టం మీద గ్రామాలకు చేరుకోవడం పరిపాటిగా మారింది. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఏజెన్సీ ప్రాంతంలో పూర్తిస్థాయి పని దినాలు కల్పించి పెరుగుతున్న నిత్యవసర అధిక ధరల అనుగుణంగా రోజు కూలీని 400 రూపాయలు చేసి ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రోజు కూలి 200 రూపాయలు ఇస్తున్న నేడు కేజీ వంటనూనె 180 కొనుగోలు చేసి ఏ విధంగా కుటుంబ పోషణ చేయగలమని బ్రతుకు భారంతో వలసలు తప్పడం లేదని పలువురు గిరిజనులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.

## కేంద్ర పార్టీ ఆదేశాల మేరకు
# డా. అంబేద్కర్ చిత్ర పటాన్ని ఏర్పాటు

**జయభేరి, జనవరి 25, అన్నమయ్య జిల్లా :**



చిత్రపటాన్ని ఏర్పాటుచేసి రాజ్యాంగ దివస్ కార్యక్రమములో భాగంగా మండలంలోని పొలిమేరపల్లి, చిన్నగొల్లపల్లి గ్రామాలల్లో వున్నా 237వ భూత్ గుంత రాచపల్లి , 240వ బూత్ బిజి రాచపల్లి, 288వ బూత్ దీన్నెలా, 239వ బూత్ సారెడ్డిగారిపల్లి బూతులల్లో నిర్వహిచడం జరిగింది ఈ కార్యక్రమము ఆయా ఆయా బూతుల అధ్యక్షుల ఆధ్వర్యంలో నిర్వహిచడం జరిగినది.

ఈ కార్యక్రమములో కిషన్ మోర్చ జోనల్ ఇంచార్జి వెంకట్రామరాజు,మండల అధ్యక్షులు యస్ వి రమణ్ గౌడ్ మాట్లాడుతూ కె.ఎం మున్షీ కూడా యూనిఫార్మ్ సివిల్ కోడ్ యొక్క ఆవశ్యక్త గురంచి ప్రస్తావించారు. సుప్రం కోర్మ్ రాష్ట్రాలకు ఉమ్మడి సివిల్ కోడ్ విషయమై మార్గదర్శకాలు తెలియచేసింది. రాజ్యంగం పట్ల, దానిని రూపందించిన మహానుభావుల పట్ల గౌర్వంతో మేము దీని అమలు దిశ్గా పనిచేసూన్నాము. కాన్ష కాంగ్రెస్ కు రాజ్యంగం అంటే కంచిత్తా కూడా గౌర్వం లేదు. దేశ్ దికూాచిగా కాకుండా కాంగ్రెస్ రాజ్యంగానిా తన చేతిలో ఆయుధంగా భావిస్ాంది. ప్రజలను భయపెట్డానిక తమకు అనుకూలంగా రాజ్యంగానిా సవర్ణ చేస్తా వచిచంది. కాంగ్రెస్ క తన పార్ట్ రాజ్యంగం మీదనే విశ్వాసం లేదు. దేశ్ రాజ్యంగానిా గౌర్వించాలంటే ఒక్ ప్రజ్ఞామయ స్ఫూరా కావాలి. అది వార దగగర్ లేదు. ప్రధానమంత్రి ఎనిాక్ సమయంలో పటేల్ గారక 16 ఓట్లల రాగా, నెహ్రూ క ఒక్కట్ంటే ఒక్క ఓట్ల కూడా పడలేదు. రాజ్యంగం ప్రకార్ం పటేల్ ప్రధానమంత్రి అవావలసిన పరసితి. కాన్ష దేశ్ రాజ్యంగం పట్ల కాన్ష, తమ పార్ట్ రాజ్యంగం పట్ల కాన్ష విశ్వాసం లేని నెహ్రూ తాను సాయంగా ప్రధానమంత్రి పీఠంపై కూరుచన్నారు.అదే పార్టక చందిన వెనుకబడిన వరాగనిక చందిన అధయక్షుడు సీతారాం కేసర గారని ఎలా అవమానించారో ఆ తర్ం వాళ్ళకు గురూాండే ఉంట్లంది. తమ పార్ట్ అధయక్షుడిని, రాజ్యంగానిా గౌర్వించలేనివారు దేశ్ రాజ్యంగానిా గౌర్వించాలని ఆశంచలేం. మాకు రాజ్యంగం అంటే ఒక్ పవిత్ర భావన ఉంది. దానిపై గౌర్వం ఉంది. దీనిక ఉదాహర్ణగా 1996లో వాజపేయి ప్రధానమంత్రిగా ఉండి, కేవలం 13 రోజుల పాటే ప్రభుతాం నడిచిన ఉదంతానిా చప్పుకోవచ్చచ. పదవి కోసం బేరాలాడే సాభావం కాదు మా పార్టి.

# అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఏకగ్రీవం

■ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి

జయభేరి, ఘట్కేసర్ :



పోచారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. అనంతరం వీడ్కోలు సభనిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముక్య అతిధిగా మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుదీర్ రెడ్డి పాల్గొన్నారు. శనివారం పోచారం మున్సిపల్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది.

దాదాపు 2కోట్ల 20లక్షల 87వేల రూపాయల అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో మరమత్తులకు పోచారం పురపాలక సంఘంలో సీసీ కెమెరాలు విలీన గ్రామాల స్పెషల్ శానిటేషన్ డ్రైవ్, పారిశుధ్య విభాగం ప్రజా పాలన నిర్వహణ కోసం, స్టేషనరీ కొనుగోలు, టౌన్ ప్లానింగ్ సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ పనులు మొదలగు అంశాలపై చర్చించారు. అనంతరం ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో అయిదేళ్ళలో దాదాపు 60 కోట్లతో భావనలు సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ లు, జంక్షన్ ల అభివృద్ధి శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ రెడ్డియా నాయక్, కమీషనర్ వీరా రెడ్డి, కౌన్సిలర్స్ గోంగాళ్ళ మహేష్, నార్రి ధన లక్ష్మి కషయ్య, చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, అకిటి శైలజ బల్ రెడ్డి, మెట్టు బల్ రెడ్డి, బాలగొని వెంకటేష్ గౌడ్, నల్ల వెల్లి లక్ష్మి శేఖర్ ముదిరాజ్, బెజ్జంకీ హారిప్రసాద్ రావు, సామల శ్రీలత బుచ్చిరెడ్డి, సూర్వి రవీందర్ గౌడ్, అబ్బవతి నీ సరిత స్వామి, సూర్వి సుధ లక్ష్మీ శ్రీనివాస్, బద్దం మమతా జగన్ మోహన్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు అక్రమ్ అలీ, దాసరి శంకర్ వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.









# గణతంత్ర దినోత్సవ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

■ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ శుభాకాంక్షలు

జయభేరి, దేవరకొండ :

గణతంత్ర దినోత్సవ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన ఆవశ్యకత ఉందని దేవరకొండ మాజీ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు. దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు ఆయన గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాతలకు నివాళులర్పిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. స్వాతంత్ర్య యోధులను స్మరించుకొని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగంలోని విలువలు, హక్కుల కోసం పాటుపడాలన్నారు. స్వాతంత్ర్య ఫలాలను అనుభవించేందుకు తోడ్పడిన గొప్ప భక్తులందరి స్మారక దినోత్సవంగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటామని అన్నారు. స్వాతంత్ర్యం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన సత్యం, అహింసా, శాంతి, సంఘీభావం, సార్వత్రిక సౌభ్రాతృత్వం యొక్క గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటారని అన్నారు. ప్రజలే స్వయం పాలకులై తమ ప్రభుత్వాలను నిర్దేశించుకునే సర్వసత్తాక సార్వభౌమాధికారం భారత దేశ ప్రధాన లక్షణమని అన్నారు. భిన్న సంస్కృతులు, విభిన్న సాంప్రదాయాలు, విలక్షణమైన సామాజిక భిన్నత్వంతో కూడిన ఏకత్వాన్ని ప్రదర్శించడమే ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశమైన భారత దేశం యొక్క గొప్పతనమని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం భారత పౌరుల విశ్వమానవతత్వానికి, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక, ప్రాపంచిక దృక్పథానికి ప్రతీకగా నిలుస్తున్నదన్నారు. పలు రకాల వేష భాషలు, ప్రాంతాలు, నైసర్గిక స్వరూపాలతో కూడిన భారత దేశం రాష్ట్రాల సమాఖ్యగా ఏకత్వాన్ని ధృఢంగా కొనసాగించడం గర్వకారణమన్నారు.

# ఉపాధ్యాయుడి అహంకారం

జయభేరి, జనవరి 25, నాగర్ కర్నూలు :

నాగర్ కర్నూల్ జిల్లా బల్మూరు మండలం కొండనాగుల జెడ్పి హైస్కూల్లో నైన్త్ క్లాస్ రూమ్ లో విద్యార్థినిల పైకి శ్రీనివాస్ రెడ్డి అనే ఉపాధ్యాయుడు చెప్పు విసిరాడు. ఘటనలో ఓ విద్యార్థిని మెడకు, చెవ్వుకు, చెప్పు తగలడంతో గాయాలు అయ్యాయి. సదరు విద్యార్థినిన తల్లిదండ్రులకు ఫిర్యాదు చేసింది. పాఠశాల లోనే శ్రీనివాస్ రెడ్డికి విద్యార్థిని తల్లిదండ్రులు దేహశుద్ధి చేసారు. ఇద్దరు విద్యార్థినిలు నవ్వారని శ్రీనివాస్ రెడ్డి చెప్పు విసిరేసాడు. మరొక విద్యార్థికి విసిరిన చెప్పు మెడకు తగలడంతో గాయాలు అయ్యాయి.

# డబ్బులు డిమాండ్ చేస్తే ఫిర్యాదులు చేయండి

■ జర్నలిస్టుల ముసుగులో వసూళ్లకు పాల్పడితే చర్యలు తీసుకోవాలి
■ ఏసీపీ ని కోరిన కూకట్ పల్లి ప్రెస్ క్లబ్
■ బోర్ల వద్దకు, సామాన్యులను ఇబ్బందులకు గురిచేయొద్దు

జయభేరి, కూకట్పల్లి :



గౌరవప్రదమైన జర్నలిజం వృత్తిని అప్రతిష్టపాలు చేస్తున్నటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కూకట్పల్లి ప్రెస్ క్లబ్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు కూకట్పల్లి ఏసిపి శ్రీనివాసరావును కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టులకు ప్రత్యేక గుర్తింపు ఉందని, జర్నలిస్టులది అతి కీలకమైన పాత్ర అని చెప్పారు. కానీ ఈ మధ్యకాలంలో కొత్త దోరణిలతో జర్నలిస్టుల విలువలు మస్కబారే విధంగా కొందరు ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్యులకు అండగా నిలవాల్సిన జర్నలిస్టులే వారిని ఇబ్బందులకు గురిచేస్తున్న సంఘటనలు వెలుగు చూస్తుండడం విచారకరమన్నారు. సమాజంలో ఈ పోకడలతో జర్నలిస్టులు అంటే సామాన్యులకు చులకన భావం ఏర్పడుతుందని ఆవేదన చెందారు.

జర్నలిస్టుల విలువలను కాపాడాల్సిన అవసరం ఉందని ఏసిపిని కోరారు. జర్నలిజం ముసుగులో అక్రమ మార్గంలో వసూళ్లకు పాల్పడుతున్న వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. బోర్ల దగ్గరికి, సామాన్యులు ఇల్లు కట్టుకుంటే వారి దగ్గరికి వెళ్లి డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా ఇలాంటి అక్రమాలకు పాల్పడితే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. జర్నలిస్టుల పేరుతో సామాన్యులను ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏసీపికి జర్నలిస్టులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో ఉన్న జర్నలిస్టులకు ప్రస్తుతం ఉన్నటువంటి వారికి చాలా వ్యత్యాసం కనిపిస్తుందన్నారు. జర్నలిస్టుల పట్ల సామాన్యులకు చులకన భావం ఏర్పడిందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. బాధితుల వద్ద నుంచి ఫిర్యాదులు అందితే కచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జర్నలిస్టు సంఘాల నాయకులు గడ్డమీది బాలరాజు, ఆర్కే దయాసాగర్, నిమ్మల శ్రీనివాస్, ఎం ఏ కరీం, నవీన్ రెడ్డి, ఏబీఎన్ వేణు, నాగరాజు, క్రాంతి, గంగరాజు, సదా మహేష్, మాణిక్య రెడ్డి, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ

■ 2లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేత
■ బిఆర్ఎస్ శ్రేణులకు అండగా బిఆర్ఎస్ పార్టీ

జయభేరి, గజ్వేల్, జనవరి 25 :



బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పూర్తి అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని మాజీ ఎఫ్డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి అన్నారు. గత కొన్ని రోజుల క్రితం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త నీల యాదగిరి కరెంట్ షాక్ తగిలి మృతి చెందారు. శనివారం వర్గల్ మండలంలోని మీనాజీపేట గ్రామంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సహకారంతో మంజూరైన ప్రమాద బీమా 2 లక్షల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేసినరు.

ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రజల పార్టీ అని, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఒక్క గజ్వేల్ నియోజకవర్గంలోనే దాదాపు 97,500 సభ్యత్వాలు కలిగి ఉన్న పార్టీ అని దాదాపు ఇప్పటి వరకు 381 మృతుల కుటుంబ సభ్యులకు 7 కోట్ల 62 లక్షల రూపాయలు ప్రమాద బీమా అందించడం జరిగిందన్నారు. భారతదేశంలోని ఏ పార్టీ కూడా కార్యకర్తల కోసం ఇలాంటి సౌకర్యాన్ని కల్పించలేదన్నారు, కార్యకర్తను కంటికి రెప్పల కాపాడుకుంటుందని తెలిపారు. కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన తాము అందుబాటులో ఉంటామని తెలిపారు.

రాబోయే ఎన్నికలలో అధికారం మనదే అని ముఖ్యమంత్రి కేసీఆర్ అవుతారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు, కాంగ్రెస్ పథకాల అమలుకు నిరంతరం ప్రశ్నిస్తూ ఉండాలని కాంగ్రెస్ విధానాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలను పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వేలూరు వెంకట్ రెడ్డి, ఎంపీపీ లతా రమేష్ గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు దేవగనిక నాగరాజు, నాయకుల కుమార్ యాదవ్, నగేష్, రవి రెడ్డి, నాగరాజు నర్సింలు గ్రామస్తులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చల్లా ధర్మారెడ్డి దిష్టిబొమ్మ దహనం

జయభేరి, పరకాల, జనవరి 25:



ప్రజా ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి నేటి వరకు ప్రజల్లో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని సమస్యల పరిష్కారం కోసం పరకాల నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పై అనిచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దిష్టిబొమ్మ పరకాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో చల్లా ధర్మారెడ్డి దిష్టిబొమ్మ ను దహనం చేయడం జరిగింది. 10 సంవత్సరాలు అధికారంలో ఎలుగబెట్టి ప్రజలకు ఏం చేశారని ప్రజలు నినాదాలు చేస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే స్థానిక ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని ధర్మారెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ మార్కెట్ చైర్మన్ రాజిరెడ్డి మాజీ ఎంపిపి ఒంటేరు రామ్మూర్తి, నాయకులు దుబాసి వెంకట స్వామి, బొచ్చు సంపత్, బొమ్మకంటి చంద్రమౌళి, బొచ్చు రవి, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.




# మున్సిపల్ పాలకవర్గం వీడ్కోలు సన్మాన సభ

■ మున్సిపల్ కమిషనర్ నర్సయ్య ఆధ్వర్యంలో ఘన సన్మానం, జ్ఞాపికను అందజేశారు

జయభేరి, గజ్వేల్, జనవరి 25 :

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ పాలకవర్గం వీడ్కోలు సన్మాన సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పాలకవర్గాన్ని మున్సిపల్ కమిషనర్ నర్సయ్య ఆధ్వర్యంలో ఘన సన్మానం చేసి జ్ఞాపికను అందజేశారు. అనంతరం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ప్రగతి నివేదిక బుక్స్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ప్రజలకు రుణపడి ఉంటామని, మాకు అవకాశం ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఐదు సంవత్సరాల కాలంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్, జఖియోద్దీన్ ,మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు డైరీ ఆవిష్కరణ



జయభేరి, గజ్వేల్, జనవరి 25 :

సిద్దిపేట జిల్లా గజ్వేల్ డివిజన్ ఆఫీసులో డిఈ భాను ప్రకాష్,గజ్వేల్ ఎడి జగదీష్, ములుగు ఎడి శ్రీనివాస్ ,ఏఈ మారుతి, ఏఈ బాబయ్య చేతుల మిదుగా తెలుగు సిఐటియు యూనియన్ డైరీ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్పీడీసీఎల్ కంపెనీ కమిటీ సహాయ కార్యదర్శి రమగౌని రవికుమార్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎలుపుల యాదగిరి యాదవ్, గజ్వేల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి శిరినేని భూపతి రాజు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దూలం యాదగిరిగౌడ్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్ , సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు నరేష్ రెడ్డి, డివిజన్ నాయకులు గోవర్ధన్ నర్సింలు, శ్రీకాంత్ S.బాబు ,రాములు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



గజ్వేల్, జనవరి 25 :

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రెండోవార్డు క్యాసారంలో శనివారం సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సీసీ రోడ్డు పనుల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ మోహన్ అన్న గారి రాజిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్ సి రాజమౌళి, స్థానిక కౌన్సిలర్ బాలమణి, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ బాబా, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కప్ప భాస్కర్, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ కొత్తపేట కరుణాకర్ రెడ్డి, యాదగిరి, గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలతో కలిసి కొబ్బరికాయ కొట్టి సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వంలో అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో ఎలాంటి రాజీ పడకుండా చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాసారం గ్రామ ప్రజలు పలువురు పాల్గొన్నారు.

# మండలం లో ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ

■ ప్రతీ ఒక్కరు ఓటు ప్రాముఖ్యతను తెలుసుకోవాలన్న అధికారులు




జయభేరి, జనవరి 25:

జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మేడ్చల్ జిల్లా శామీర్ పేట, మూడు చింతలపల్లి మండలాలలో ప్రతిజ్ఞ నిర్వహించారు. శామీర్ పేటలో తహసీల్దారు యాదగిరిరెడ్డి ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ నిర్వహించి ర్యాలీ నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది వజ్రాయుధం లాంటిదని ప్రతీ పౌరుడు ఓటు హక్కుని వినియోగించుకోవాలని సూచించారు. ఇక మూడు చింతలపల్లి మండలంలో తహసీల్దారు వెంకటనర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ నిర్వహించారు. ముఖ్యంగా యువత ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నాగజ్యోతి, స్థానిక నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు దేహదారుఢ్యంతో పాటు ఆత్మవిశ్వాసం పెంపొదిస్తాయి



జయభేరి, దేవరకొండ :

క్రీడలు దేహదారుఢ్యంతో పాటు ఆత్మవిశ్వాసం పెంపొదిస్తాయని, జీవితంలో ఎదురయ్యే ఇబ్బందులకు ఎలా అధిగమించాలో తెలియజేస్తాయని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ సిమర్ల రాజ్ కుమార్ రెడ్డి తెలిపారు. గత నాలుగు రోజుల నుండి పాఠశాలలో మేల్ ఖేల్ 2025 ముగింపు కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు క్రీడల ద్వారా ఆనందాన్ని ఆస్వాదించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను, విద్యార్థులతో కలిసి పట్టణంలోని డిండిఎక్స్ రోడ్డులో జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాలను స్థానిక ఏ.ఎస్.పి,పి. మౌనిక ఐపీఎస్ తో కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పారదర్శకవంతమైన పాలనే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి
- ధర్మారెడ్డి అభివృద్ధి పేరుతో కమీషన్ ల కోసమే కాంట్రాక్టు పనులు చేసిందు
- బిఆర్ఎస్ నాయకుల అబద్దపు ప్రచారన్ని ప్రజలు నమ్మే స్థితిలో లేరు



**జయభేరి, పరకాల, జనవరి 25:**

రాష్ట్రంలో పారదర్శకవంతమైన ప్రజా పాలనను అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన గ్రామ సభలను గ్రామ గ్రామాన నిర్వహిస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం సంగెం మండలం వెంకటాపురం గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఇండ్లు పంపిణి కార్యక్రమం పై ప్రజా పాలన గ్రామ సభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భముగా ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలే పాలకులు ఇది ప్రజా పాలన ప్రజల ఆర్థిక అభివృద్ధికి చిత్తశుద్ధితో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు రావడం జరుగుతుందని, అదేవిధంగా రేషన్ కార్డు లేనివారు ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని అన్నారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో మహిళలకు సంవత్సరానికి 12 వేల రూపాయలను రెండు విడుతలుగా పథకం వర్తిస్తుందని వారు తెలిపారు. ప్రజా పాలనలో, కులగన సర్వేలో వచ్చిన దరఖాస్తులను, అర్హులైన వారి వివరాలు గ్రామ సభలలో చదివి వినిపిస్తూ ప్రజల మధ్యలో ఎంపికకు ఈ ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించే కార్యక్రమంలో భాగంగా గ్రామాలకు వచ్చే అధికారులకు గ్రామస్తులు సహకరించి ప్రభుత్వ పథకాలను లబ్ధి పొందాలని సూచించారు. రైతు బంధు పేరుతో గత ప్రభుత్వ పాలకులు ఖజానాను ఖాళీ చేయడమే ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకొని రాష్ట్రంలో మిగులు బడ్జెట్ ఉన్న నిధులను కాజేసీ ప్రజలకు అప్పు చూపడం జరిగిందని మండిపడ్డారు. రైతు పండించే పంటకు రైతు భరోసా వర్తిస్తుందని, గుట్టలు షెడ్లు, బీడు భూములకు రైతు భరోసా వర్తించదని తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి అభివృద్ధి పనుల పేరుతో కాంట్రాక్టు పనులు కమిషన్ల కోసం చేసిన అవినీతి నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు అని 10 సంవత్సరాలు ఏమి చేయనివారు ఏ ముఖం పెట్టుకొని విమర్శలు చేస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు అబద్ధపు ప్రచారాలు చేస్తూ ప్రజలలో అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని, వారిని నమ్మే పరిస్థితులలో ప్రజలు లేరని అన్నారు. త్వరలోనే నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి వచ్చి, గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకుని సత్వరమే పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు.

# అర్హులైన పేద ప్రజలందరికీ రేషన్ కార్డులను.. ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలి



- బిఆర్ఎస్ పార్టీ దేవరకొండ మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్ విరమోని అంజి గౌడ్

**జయభేరి, దేవరకొండ :**

అర్హులైన పేద ప్రజలందరికీ రేషన్ కార్డులను, ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలి అని బిఆర్ఎస్ పార్టీ దేవరకొండ మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్ విరమోని అంజి గౌడ్ కోరారు.శుక్రవారం దేవరకొండ మున్సిపాలిటీలోని 18వ వార్డులో జరిగిన సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. అర్హులకు రైతు భరోసా అందించాలి అని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఆరు గ్యారంటీలు అబద్ధమే అని అయిన అన్నారు.ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఇస్తామని వాగ్దానం చేసిన ప్రభుత్వం, ప్రస్తుతం 20శాతం మంది లబ్దిదారులకు మాత్రమే కొత్త రేషన్ కార్డులను ప్రభుత్వం ఇస్తుంది అని,80శాతం మంది కొత్త రేషన్ కార్డులను అర్హులైన వారి లిస్టును సభలో అధికారులకు ఇవ్వాలి అని ఆయన డిమాండ్ చేశారు.మళ్ళీ కొత్తగా ఇందిరమ్మ ఇళ్ళు అని ఆశ పెడుతున్నారు అది కూడా ఉత్తదే అని ఆయన అన్నారు. సభలు అంతా ఉత్తదే.. అని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకే ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు అవి కూడా కొందరికే .రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం 80 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా, కేవలం 18 లక్షల మంది మాత్రమే అర్హులని తేల్చారు. అందులో కూడ 15శాతం లోపే పేర్లను నిర్ణయించారు అని ఆయన తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లను అర్హులైనవారికి లబ్ది చేకూరే విధంగా, మిగతా దరఖాస్తుదారుల వివరాలు సభలో అధికారులకు అందచేయాలి.గత ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 1.52 కోట్ల ఎకరాలకు "రైతు బంధు"పథకాన్ని అమలు చేయగా, ఇప్పటి ప్రభుత్వం సాగు యోగ్యమైన 1.40 కోట్ల ఎకరాలకు రైతు భరోసా ఇస్తామని చెప్పిన తరుణంలో, నిజమైన రైతులు ఈ పథకానికి దూరం కాకుండా మీరు లబ్దిదారుల ఎంపిక విషయంలో జాగ్రత్త వహించాలి అని కోరారు. ఆరు గ్యారంటీ లు, 420 హామీలను వంద రోజుల్లో పూర్తి చేస్తామని, 400 రోజులు పూర్తి అవుతున్న నెరవేర్చలేదు అని ఆయన అన్నారు. రైతుభరోసా... డిసెంబర్ 3 తర్వాత 7500 అని చెప్పి నేటికీ ఇవ్వలేదు అని ఆయన గుర్తు చేశారు. ఎన్నికల ముందే కెసిఆర్ యాసంగి రైతుబంధు ఇద్దామని ప్లాన్ చేస్తే రేవంత్ రెడ్డి అడ్డుకున్నారు అని తెలిపారు.కానీ అవే నిధులను యాసంగిలో 5 వేలే ఇచ్చి చేతులు దులుపుకున్నారు అని అన్నారు. ఆత్మీయ భరోసా పేరు మీద రైతులను ప్రభుత్వం మోసం చేస్తున్నది అని తెలిపారు. ఆత్మీయ భరోసా పథకాన్ని కోతలు విధించకుండా అమలుచేయాలి అని డిమాండ్ చేశారు.రైతు భరోసా 10వేలను 15 వేలు చేస్తామని ఎన్నికల్లో ప్రగల్భాలు కల్పి కోతలు ఎగవేతలతో 12 వేలు ఇస్తున్నారు.ఒక్కో రైతుకు ప్రభుత్వం 17,500 బాకీ ఉన్నది అని తెలిపారు.వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలని కెసిఆర్ గొప్ప ఆశయంతో రైతుబంధు తీసుకొచ్చారు అని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఎండగట్టాలి అని పిలుపు నిచ్చారు. అన్ని విభాగల్లో కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం అగ్రస్థానం లో నిలిస్తే రేవంత్ రెడ్డి సర్కార్ ఇపుడు రాష్ట్రాన్నీ అదమస్థానానికి దిగజారుస్తున్నారు.. ప్రజల్లో వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకు తప్పుడు కేసులు, తిట్ల దండకం చేస్తున్నారు. ఇంకా రుణమాఫీ 70 శాతం మందికి కాలేదు. ఇపుడు రైతు భరోసా కూడా 30 శాతం ఇచ్చి... 70 శాతం మందికి ఎగనామం పెట్టాలని చుస్తున్నారు.హామీల అమలులో పూర్తిగా వైఫల్యం అయినది అని తెలిపారు. మహిళలను మోసం చేస్తున్నారు. ఏడాది గడిచినా మహిళలకు 2500/ రూపాయలు ఎందుకు ఇవ్వడం లేదో చెప్పాలి అని ఆయన డిమాండ్ చేశారు.



# ఎవరూ ఆందోళన చెందవద్దు అర్హులందరికీ అన్ని పథకాలు అందుతాయి

- కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ మండల అధ్యక్షులు బయ్యారం మల్లారెడ్డి

**జయభేరి, గజ్వేల్, జనవరి 25 :**

సంక్షేమ పథకాలకోసం ఎవరూ ఆందోళన చెందవద్దని, అర్హులందరికి అన్ని పథకాలు ప్రభుత్వం అందిస్తుందని కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ మండల అధ్యక్షులు బయ్యారం మల్లారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన గజ్వేల్ లో విలేఖరులతో మాట్లాడుతూ గతంలో దరఖాస్తు చేసుకున్న వారితో పాటు గ్రామసభలలో, వార్డుసభలలో దరఖాస్తు చేసుకున్న వారికి కూడా అధికారులు పథకాలను అందిస్తారని మల్లారెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లలో పారదర్శకత పాటించి అర్హులను ఎంపిక చేస్తారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గ్రామసభలలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ నాయకులు బురద జల్లాలని చూశారని, కానీ వారి ఆశలు ఫలించలేదని పేర్కొన్నారు. గ్రామ సభలను వార్డు సభలను అడ్డుకునేందుకు బిఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ప్రయత్నించారని, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి ప్రయత్నాలను తిప్పికొడితే తోకలుముడిచి పారిపోయారని తెలిపారు. ప్రజలు వారి మాటలను నమ్మక పథకాలకు దరఖాస్తు చేసుకోవడం ఆనందంగా ఉందని చెప్పారు. గ్రామ సభలకు వార్డు సభలకు సహకరించిన అధికారులు పోలీసులు సిబ్బందికి మల్లారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ సభలలో వార్డు సభలలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఆహార భద్రత కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి కూడా అందజేస్తామని అన్నారు. ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తామని ఎవరు కూడా ఆందోళన పడవద్దని అన్నారు. పది సంవత్సరాలలో కేసీఆర్ పాలనలో ప్రజలకు ఉపయోగపడే పథకాలు ఒకటి కూడా తీసుకు రాలేదని అన్నారు. రైతుబంధు పేరిట వ్యవసాయం చేయకుండా ఉన్నవారికి డబ్బులు ఇచ్చి రాష్ట్ర ఖాజనాను కొల్లగొట్టారని అన్నారు. పెద్దపెద్ద భూస్వాములకు, బడా వ్యాపారస్తులకు, బడా నాయకులకు రాష్ట్ర ప్రజల సొమ్మును దోచిపెట్టి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని అన్నారు. ఇంత మంచి పథకాలు ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామసభలు వార్డు సభలు నిర్వహిస్తే వాటిని అడ్డుకునేందుకు బిఆర్ఎస్ నాయకులు గొడవలకు, ఘర్షణలకు, దాడులకు తెరలేపారని ఆరోపించారు. వారు ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు వారిని నమ్మలేదని స్వచ్ఛందంగా వచ్చి అర్హులుగా గుర్తించి తమకు పథకాలు అందజేయాలని దరఖాస్తు చేయడం ఆనందంగా ఉందని అన్నారు. వారందరికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారులు ఇలాగే సహకరించి ప్రభుత్వాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని అన్నారు. గ్రామ వార్డు సభలను విజయవంతం చేసిన అధికారులకు, పోలీసు సిబ్బందికి ప్రజలకు మల్లారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# కబ్జాదారులు నుండి మా భూమిని కాపాడండి మహాప్రభో

- విలేకరుల సమావేశంలో రైతులు ఆవేదన



**జయభేరి, పరవాడ:**

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం తాడి రెవెన్యూ సాలపువానిపాలెం గ్రామంలో సర్వే నెంబర్ 1/3ఏ లో ఉన్న 7 ఎకరాల 66 సెంట్ల భూమిని టిడిపి నాయకుడు మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి సహకారంతో గంటా సింహాచలం నాయుడు మరియు వారి అనుచరులైన వాడపల్లి వెంకట రావు మరియు ఫణీంద్రనాథ్ కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని భూయజమాని నంబూరి రోహిత్ వర్మతో పాటు మరికొందరు రైతులు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా ఇప్పటికే ఈ భూమికి సంబంధించి ఈ భూమికి వ్యతిరేకంగా ఇచ్చిన ఆర్ డి ఒ ఆర్డర్ ఆర్ ఒ ఆర్ (డి డి ఎస్ నెంబర్ . 696/2015/ సి, డేటెడ్: 26032022) మీద రైతులందరూ హైకోర్టుకు వెళ్ళడం, హైకోర్టు సీసీఎల్ ఏ లా కు డైరెక్షన్ ఇవ్వడం, సీసీఎల్ ఏ దానికి అనుగుణంగా ఎంక్వయిరీ చేసి తీర్పు ఇవ్వడం జరిగిందని, ఈ తీర్పు రైతులకు అనుగుణంగా వచ్చింది. ఈ తీర్పుకు అనుగుణంగా రైతులు మేము మా భూములను కాంపౌండ్ వాల్స్ వేసుకుని రక్షించుకుంటున్న క్రమంలో, ఈ విషయం తెలుసుకుని గంటా సింహాచలం నాయుడు తన అనుచరులు, వాడపల్లి వెంకట రావు మరియు ఫణీంద్ర నాథ్ లు మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీని సంప్రదించగా వారు గత సంవత్సరం నవంబర్ నెల 17 వ తేదీన తనకు మరియు వారి తాతగారికి మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ దగ్గర నించి ఫోన్ కాల్స్ వచ్చాయని ఈ భూమి విషయమై సెటిల్మెంట్ కు రమ్మన్నారని అందుకు వారు నిరాకరించారని తెలియచేసారు.

ఆ తరువాత జనవరి 20 వ తేదీన విశాఖపట్నం అనకాపల్లి హైవే కి ఆనుకొని ఉన్న 3 ఎకరాల 48 సెంట్ల తమ భూమిని కబ్జా చేయడానికి మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి అనుచరులమని చెప్పుకుంటున్న ఫణీంద్ర నాథ్ మరియు వారి మనుషులు భూమిలోకి ప్రవేశించి సీసీటీవీలు పగలకొట్టే దౌర్జన్యానికి పాల్పడ్డారు. దీనిపై భూయజమాని 100కు డయల్ చేయగా పోలీసులు అక్కడికి వచ్చి వారిని అదుపులోకి తీసుకున్నారు. దీని వెనుక టిడిపి నేత గండి బాబ్జి హస్తం ఉందని భూ యజమాని రోహిత్ తో పాటు రైతులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఫణీంద్రనాథ్ తో కలుపుకుని ఐదు గురిపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేశారు.

ఇప్పటికే ఈ భూమి పైన సి సి ఎల్ ఏ ఆర్డర్ తో పాటు అనకాపల్లి జిల్లా కోర్టు లో ఒ ఎస్ . 38/2022 ఇంజంక్షన్ ఆర్డర్ ఉందని కావున ఈ చర్యకు పాల్పడిన వ్యక్తులు కోర్టు ధిక్కరణకి బద్దులు అని పేర్కొన్నారు. ఇదే సర్వే నంబర్ కు సంబంధించి మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తికి మరికొంత భూమి ఉండడంతో సంఘటనా స్థలానికి చేరుకొని పోలీసులతో మాట్లాడారు. భూ కబ్జాకు పాల్పడుతున్న గంటా సింహాచలం నాయుడు మరియు వారి అనూచారులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు.

గతంలో కాకినాడ ఎమ్మెల్యేగా ఉన్న ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్ లతో చేతులు కలిపి కబ్జాకు ప్రయత్నించారని, ఇప్పుడు టిడిపి ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీతో చేతులు కలిపి తమ భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తమకు తగిన న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

# జాతీయ ఓటర్ల దినోత్సవం

**జయభేరి, దేవరకొండ :**

రెవెన్యూ డివిజన్, దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వారి ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక డిండి చౌరస్తా నుండి బస్టాండ్ వద్దకు ర్యాలీ రూపంలో వెళ్లి అక్కడ RDO రమణారెడ్డి, ASP మౌనిక పాల్గొని విద్యార్థులకు ఓటు ప్రాముఖ్యత గురించి వివరించినారు ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటుని నోటుకు అమ్ముకోవద్దని ఓటే వజ్రాయుధమని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో D S A అధ్యక్షుడు NVT, తాసిల్దార్ సంతోష్ కిరణ్, సీఐ నరసింహులు, కమిషనర్ సుదర్శన్, ఎంపీడీవో డేనియల్, మాతృనాయక్, రాజకుమార్ రెడ్డి, అయూబ్, బత్తుల అమర్, తాళ్ల సురేష్, పొన్నబోయిన సైదులు, అన్వర్, PET చరణ్, డాన్స్ మాస్టర్ జగన్, నాగర్జున, కృష్ణ, హనుమంత్, నాగరాజు, హరి ,రాము, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# క్రీడాకారులను అభినందనలు తెలుపిన సిఐ మల్లికార్జునరావు

**జయభేరి, పరవాడ:**

ప్రస్తుత విద్యా సంవత్సరంకు గాను సంస్కృతి గ్లోబల్ స్కూల్ నుండి ఆర్చరీ, షూటింగ్, స్విమ్మింగ్, బాక్సింగ్, వుషు క్రీడాంశాలు నుండి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు నిర్వహించిన జాతీయ స్థాయి లో పాల్గొన్నా 18 మంది క్రీడాకారులను పరవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్. మల్లిఖార్జున రావు అభినందనలు తెలిపారు. ఈ చేతుల మీదుగా క్రీడాకారులకి సి ఐ స్పోర్ట్స్ కిట్లను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏది అయితే క్రీడవిధానం అమలు చేస్తుందో దానికి అనుగుణం గా పాఠశాల విద్యా తో పాటు క్రీడలకు మరియు క్రీడాకారులు అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ ఎన్. సీతాలక్ష్మి,సీఈఓకె. నిశాంత్, ఉపాధ్యాయలు క్రీడా శిక్షకులు పాల్గొన్నారు.




# విష్ణు కెమికల్ ప్రమాదంపై సమగ్ర విచారణ చేపట్టాలి

- ప్రమాదంలో మరణించిన వ్యక్తికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి
- ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ డిమాండ్



**జయభేరి, పరవాడ:**

పరవాడ మండలం పరవాడ ఫార్మసిటీలో విష్ణు కెమికల్ పరిశ్రమలో శనివారం కన్వీనర్ బెల్ట్ లోపడి ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కాంట్రాక్ట్ కార్మికుడు రాజ్ విర్ మృతి పై సమగ్ర విచారణ చేయాలని ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. శనివారం గని శెట్టి విశాఖ కేజీహెచ్ మార్చురిలో మృతదేహాన్ని పరిశీలించి అనంతరం ఆయన జరిగిన ప్రమాదంపై సమగ్ర విచారణ చేసి చర్యలు చేపట్టాలని ఫార్మా పరిశ్రమంలో వరుస ప్రమాదాలతో భయాందోళనకు గురవుతున్నారని అరిచేతులో ప్రాణాలు పెట్టుకుని కార్మికులు ఫార్మా పరిశ్రమల విధులు నిర్వహిస్తున్నారని మృతి చెందిన రాజ్ వీర్ కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని గనిశెట్టి డిమాండ్ చేశారు.

# కౌన్సిలర్ ను సన్మానించిన మైనారిటి నాయకులు అలీ



**జయభేరి, పరకాల, జనవరి 25:**

పరకాల మున్సిపల్ లో 14వ వార్డు కౌన్సిలర్ గా 5 సంవత్సరాల పదవీ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా సౌమ్యులు, వివాద రహితులు అయిన మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్ ని శనివారం పరకాల మున్సిపల్ కార్యాలయంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన పరకాలపట్టణ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ మాజీ అధ్యక్షులు ఎండీ అలీ. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ రాజిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దుబాసి వెంకట స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# అధ్యక్షులు ఎదుల ఎల్లయ్య మాదిగకు శాలువాతో సన్మానం



**జయభేరి, కొండమల్లేపల్లి :**

కొండమల్లేపల్లి మండల MRPS అధ్యక్షులు ఎదుల ఎల్లయ్య మాదిగ ఎన్నికైన సందర్భంగా కొండమల్లేపల్లి PACS చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో చింతకుంట్ల మాజీ సర్పంచ్ శ్రీను MRPS నాయకులు పంది సాయిలు, ఎదుల కిరణ్ కుమార్ మరియు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు మోయిన్ పాషా, కొర్ర యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు నూతన పథకాల ప్రారంభోత్సవం

- నాలుగు నూతన పథకాల ప్రారంభోత్సవం కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి
- ప్రతి మండలంలో ఒక గ్రామంలో నాలుగు పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం
- పండగ వాతావరణంలో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించాలి
- ప్రతి పథకం జాబితాలో అర్హులు మాత్రమే ఉండేలా అప్రమత్తంగా ఉండాలి
- నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్



**జయభేరి, జనవరి 25, ఖమ్మం జిల్లా :**

నాలుగు నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ఖమ్మం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ గ్రామ, వార్డు సభలను సమర్థవంతంగా నిర్వహించినందుకు అధికారులకు ముందుగా అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ పథకాలను లాంఛనంగా ప్రతి మండలంలో ఒక గ్రామంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. జనవరి 26న ఎంపిక చేసిన గ్రామాలలో మధ్యాహ్నం ఒంటి గంటకు నాలుగు పథకాలను అధికారికంగా ప్రారంభించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగాలని, 4 పథకాలకు సంబంధించి సదరు గ్రామాల్లో అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు. నాలుగు నూతన పథకాల ప్రారంభోత్సవం లో అర్హులు మాత్రమే జాబితాలో ఉండేలా అప్రమత్తంగా ఉండాలని, గ్రామ సభలలో స్వీకరించిన నూతన దరఖాస్తులను సైతం పరిశీలించి అర్హులు ఉంటే రేపటి జాబితాలో చేర్చాలని అన్నారు. నూతన రేషన్ కార్డులజారీని తహసిల్దార్ బృందం, ఇందిరమ్మ ఇండ్ల జాబితాను ఎంపీడీవో బృందం, రైతు భరోసా జాబితా ను మండల వ్యవసాయ అధికారి బృందం, ఇందిరమ్మ రైతు భరోసా జాబితాను ఏపిఓ, నరేగా బృందం పరిశీలించి, ఆ జాబితాలో అర్హులు మాత్రమే ఉండేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరగాలని, నాలుగు పథకాలకు సంబంధించి లబ్దిదారులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చేలా చూడాలని, లబ్ధిదారుల వివరాలను గ్రామాలలో ప్రదర్శించాలని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి గ్రామంలో మంచి ఏర్పాట్లు చేయాలని,

ముందస్తుగా ముఖ్యమంత్రి గారి సందేశాన్ని ప్రతి గ్రామంలో ప్రదర్శించాలని సీఎస్ అన్నారు.

నాలుగు పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రజలకు మరోసారి వివరించాలని, ఎంపిక కాబడిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు జారీ చేయాలని, అనంతరం ప్రజా ప్రతినిధులు తమ సందేశాలు అందించాలని, ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులను, ప్రభుత్వ అడ్వైజర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్ లను ఆహ్వానించాలని సీఎస్ పేర్కొన్నారు. నాలుగు పథకాల ప్రారంభోత్సవం కోసం ఎంపిక చేసిన గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపి, క్షేత్రస్థాయి విచారణ చేయాలని, ఆ దరఖాస్తులలో అర్హులు ఉంటే పేర్లు నమోదు చేసి ఆదివారం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పథకాలను సంబంధిత లబ్ధిదారులకు వర్తింపజేయాలని అన్నారు. ప్రతి మండలంలో నాలుగు పథకాల ప్రారంభోత్సవం కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎక్కడ ఎటువంటి గందరగోళం జరిగేందుకు వీలు లేదని, ప్రభుత్వ పథకాలు అర్హులైన చివరి లబ్ధిదారుడు వరకు చేరతాయనే విశ్వాసాన్ని ప్రజలలో కల్పించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ప్రతి మండలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పథకాలు అమలు తప్పనిసరిగా ప్రారంభం కావాలని అన్నారు. ఈ వీడియో సమావేశంలో డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం రాష్ట్రం మా సభలకు బయలుదేరిన సిపిఎం నాయకులు

**జయభేరి, జనవరి 25, మక్తల్ :**



భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు(CPM)రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా 25వ తేదీన సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించే బహిరంగ సభ కు మక్తల్ ఏరియా కమిటీ కార్యదర్శి పుంజనూరు ఆంజనేయులు, సి ఆర్ గోవింద్ రాజ్ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, అశోక్, శివ, బ్యాగరీ నరసింహ, వాకిటి వెంకటయ్య, నరసింహ, సూర్య ప్రకాష్, నయీమ్ తదితరులు బయలుదేరారు.

ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం రాష్ట్ర భవిష్యత్తు కోసం సకల జనుల సంక్షేమ కోసం జరిగే సిపిఎం రాష్ట్ర నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపు ఇచ్చారు. అసమానతలు లేని సమాజం కోసం నిరంతరం పోరాడుతూ అణగారిన జాతుల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ సిపిఎం మాత్రమేనని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన విద్య వైద్యం అందాలని, రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించాలని భూమి లేని పేదలందరికీ భూమి పంపిణీ చేయాలని, వారి సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేస్తున్న సిపిఎం పార్టీకి అండగా నిలబడాలని కోరారు. ఈ మహాసభలకు సిపిఎం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్, బీవీ రాఘవులు సహా రాష్ట్ర నాయకత్వం హాజరవుతారని అన్నారు 25 నుండి 28 వరకు 4 రోజుల పాటు మహాసభలు జరుగుతాయని ఈ మహాసభలలో గత పోరాటాలను సమీక్షించి భవిష్యత్ పోరాటాలకు ప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు.

25వ తేదీన సంగారెడ్డి పట్టణమూలో పీఎస్ఆర్ గ్రౌండ్ లో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామని తెలిపారు. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం వెంటనే ప్రారంభించాలన్నారు అన్నారు. ఈ బహిరంగ సభకు మక్తల్ మండలంలోని సిపిఎం పార్టీ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. బిజెపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యం కావాలని పిలుపునిచ్చారు ప్రజలు, ప్రజాస్వామిక వాదులు మేధావులు విద్యార్థులు మాసబల్లను విజయం కోరారు. ఈ కార్యక్రమంలో మక్తల్ ఏరియా కార్యదర్శి పుంజనూర్ ఆంజనేయులు సి ఆర్ గోవింద్ రాజ్ పార్ట్ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## పాల్వంచ లో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు

**జయభేరి, జనవరి 25, ;**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో స్థానిక ఆటో డ్రైవర్ల కు ట్రాఫిక్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్, రోడ్డు ప్రమాదాలు పై అవగాహన కార్యక్రమాన్ని కల్పించిన డీఎస్పీ సతీష్ కుమార్, సీఐ సతీష్,ఎస్సై సుమన్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఫరుక్.

## ఓటు హక్కు మన హక్కు



**జయభేరి, జనవరి 25, అదిలాబాద్ జిల్లా**

బేలా మండల కేంద్రంలో 15 జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా బేలా మండల కేంద్రంలో శనివారం కళాశాల విద్యార్థిని విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు అందులో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని కోరారు మరియు వచ్చే ఎన్నికల్లో ఓటు హక్కు ను సద్వినియోగం చేసుకొని సమస్త నాయకుడిని ఎన్నుకోవాలని సూచించారు.

# ఓటు హక్కు మన హక్కు

- స్థానిక వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిజ్ఞ

**జయభేరి, జనవరి 25,:**




ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి జీవం అని, స్థానిక వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. శనివారం దేశవ్యాప్తంగా నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా, కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ శంకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రాముఖ్యత వివరించడం జరిగింది.

భారతదేశ పరోక్ష ప్రజాస్వామ్యంలో ఎన్నికల చాలా కీలకమని, ఈ ఎన్నికల నిష్పక్షపాతంగా, నిజాయితీగా జరపటానికి జనవరి 25, 1950న రాజ్యాంగం ప్రకారం భారతదేశంలో ఎన్నికల కమిషన్ను నియమించడం జరిగిందని ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో నిజాయితీగా, నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహించడానికి ఏర్పాట్లు చేయడం జరుగుతుంది.

2011 సంవత్సరము నుంచి భారతదేశంలో దేశవ్యాప్తంగా ఎన్నికల కమిషన్ ఏర్పడిన జనవరి 25న తలుచుకుని జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నారని తెలిపారు. 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకుని నిష్పక్షపాతంగా, నిజాయితీగా ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఓటర్ల చేత ఓటు ప్రతిజ్ఞ చేపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల స్థాయిలో ప్రథమ బహుమతి పొందిన శ్రీ రామకృష్ణ విద్యాలయ విద్యార్థి

- అభినందించిన పాఠశాల కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్

**జయభేరి, జనవరి 25, :**



15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండల స్థాయిలో జరిగిన వ్యాసరచన పోటీలలో శ్రీ రామకృష్ణ విద్యాలయం ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి గొడుగు అభినవ్ కిరణ్ మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఏకే మన్సూర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కరికే ఊర్మిళ ప్రసాద్ బాబు, ప్రిన్సిపాల్ నిమ్మ రాంరెడ్డి విద్యార్థిని అభినందించారు. అదే విధంగా పాఠశాల ఉపాధ్యాయులు గుగ్గిళ్ల కరుణాకర్ రెడ్డి, వేములవాడ భాస్కర్, ఏలికట్టే నర్సింహులు, వడ్డేపల్లి మోనాలీసా, ఇజ్జగిరి మంజుల, అలుబోజు గీత, గొడుగు శారద, తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.



## ఘనంగా బిఎల్ఎఫ్ ఏడవ ఆవిర్భావ దినోత్సవం

**జయభేరి, జనవరి 25, కామారెడ్డి :**

బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బిఎల్ఎఫ్ ఏర్పడి జనవరి 25తో ఏడు సంవత్సరాలు పూర్తి చేసుకుందని రాష్ట్ర నాయకులు జబ్బర్ సిద్ది రాములు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల బహుజనుల రాజ్యాధికారం కోసం ఏర్పడిన బిఎల్ఎఫ్ అనేక ఉద్యమాలు చేసి బహుజనుల కోసం లాల్ నీల్ ఐక్యత కోసం పోరాటం చేస్తూ ప్రజలను మనలను పొందుతూ ఉద్యమాలు ఊపిరిగా ఏర్పడిన బహుజన లెఫ్ట్ ఫ్రంట్ ఏడో సంవత్సరం పూర్తి చేసుకొని ఎనిమిదో సంవత్సరంలో అడిగి పెట్టిందని అలాగే ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ఇచ్చిన ఆరు క్యాలెండర్ను అమలు చేయాలని విద్యా వైద్యం పేదవాడికి అందే విధంగా చూడాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ప్రజా పాలన పేరుతో ప్రజలను మభ్యపెట్టే ప్రభుత్వం ఇకనైనా ప్రజల పాములతో చెలగాటమాడకుండా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన రైతు భరోసా మహిళా సాధికారత అనేక హామీలను ఇచ్చి ఆ హామీలను నెరవేర్చుకోవాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమం చేస్తామని ప్రభుత్వమే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సాయి కృష్ణ మైపాల్ గంగామణి నాగారపు ఎల్లయ్య ప్రసాద్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు లేని నిరుపేదలకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి



**శాయంపేట, జనవరి 25 :**

అర్హులకు న్యాయం జరగాలని బిఎస్ఎస్ మరియు దళిత సంఘం నాయకులు అన్నారు.శాయంపేట మండల కేంద్రం ముందు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అరికిళ్ల దేవయ్య, మారపల్లి క్రాంతి కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రజలకు ఇందిరమ్మ రాజ్యంపై నమ్మకంతో అధికారాన్ని అప్పచెప్పారని, ఆ తల్లి యొక్క రుణం తీర్చుకుందాం అని ప్రజలంతా ముక్తకంఠంతో ఆమె ఆశయాలను సాధించాలని, అధికారాన్ని అప్పజెప్పడం జరిగింది, కాబట్టి ప్రస్తుతం జరుగుతున్న నాలుగు గ్యారెంటీ ల అమలులో భాగంగా ఎక్కడ అవకతవకలు జరగకుండా, అసలైన అర్హులకే లబ్ధి చేకూరాలని ఈ సందర్భంగా అన్నారు. కానీ కొన్నిచోట్ల అందుకు భిన్నంగా అసలైన లబ్ధిదారుల పేర్లు కనీసం లిస్టులో కూడా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయంపై స్థానిక ఎంపీడీవో ను వివరణ కోరగా ఆ లిస్టు తో మాకు ఎటువంటి సంబంధం లేదు అవి పైనుండి వచ్చాయి అని మాకు తెలియదు అని మండలాధికారి చెప్పడం విడ్డూరమని అన్నారు.ప్రభుత్వ అధికారుల మాట తీరు చూస్తే అర్హులకు అన్యాయం జరుగుతుందని స్పష్టంగా అర్థమవుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అసలైన అర్హులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఎస్ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్, జిల్లా నాయకులు మారపల్లి విజయ్, బాధితులు తుడుం రవీందర్, వరలక్ష్మి, పాపయ్య, అశోక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు జాబితాలో పేరు లేకపోవడం గమనార్హం



**శాయంపేట, జనవరి 25 :**

ప్రజా పాలన లోని భాగంగా నిర్వహించించిన శాయంపేట మండలంలోని గ్రామసభలలో నిజమైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతులకు సంబంధించిన రైతు భరోసా రైతు ఆత్మీయ భరోసా ఈ నాలుగు పథకాలలో అర్హులకు దరఖాస్తు చేసుకున్న వారికి దరఖాస్తు జాబితాలో వారి పేర్లు రాకపోవడం చాలా గమనార్హంగా ఉందని బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ అన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. ఇండ్లు లేని వారికి అద్దె ఇంట్లో ఉంటున్న వారికి కూడా ఇండ్లు ఉన్నాయని వారినీ ఆ జాబితా నుండి వారి పేర్లను తొలగించడం అసలు భూమిలేని నిరుపేదలకు వంద రోజులలో పని దినాలలో 2023 2024 లో పని చేసిన వారికే సంవత్సరానికి 12,000 రూపాయలు ఇస్తామనడం కొన్ని సంవత్సరాల నుండి జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా పనులు చేసిన వారి పేర్లు ఈ పథకం జాబితాలో లేకపోవడం, భూమిలేని వారికి అని చెప్పి ఇలా కొరివిలు పెట్టడం ఈ పథకాలు ఏవి ప్రజల కోసం పెట్టినవి కాదని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజలను తమ వైపు ఏ విధంగా తిప్పుకోవాలని ఆలోచించి చేసిన ఇందిరమ్మ ఇండ్ల ఎన్నికల డ్రామా అని ఆయన ఆరోపించారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కొత్తపల్లి శ్రీకాంత్ సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి చేనేత సెల్ మాజీ జిల్లా కన్వీనర్ వనం దేవరాజ్, సీనియర్ నాయకులు కోమటి రాజశేఖర్, భూత్ అధ్యక్షులు కడారి చంద్రమౌళి, బత్తుల రాజేష్, పైడిమల్ల సుధాకర్, గొట్టిముక్కుల సుమన్ తదితరులు పాల్గొన్నారు.




# కలెక్టర్ కావాల్సిన అమ్మాయి..
# ఇప్పుడు టాలీవుడ్ హీరోయిన్..

సోషల్ మీడియాలో స్టార్ హీరోయిన్లకు సంబంధించిన ప్రతి చిన్న విషయం తెగ వైరలవుతుంది. ముఖ్యంగా తారల పర్సనల్ విషయాలు తెలుసుకోవడానికి నెటిజన్స్ తెగ ఇంట్రెస్ట్ చూపిస్తుంటారు. టాలీవుడ్ ఇండస్ట్రీలో ఒకప్పుడు ఆమె క్రేజీ హీరోయిన్. కానీ ఇప్పుడు బాలీవుడ్ షిఫ్ట్ అయ్యింది. చిన్నప్పుడు స్కూల్లో టాపర్. ఉన్నత చదువులు చదివి IAS కావాలని ఎన్నో కలలు కంది. కానీ అనుహ్యంగా సినిమాల్లోకి అడుగుపెట్టింది. నటనపై ఆసక్తితో సినీరంగంవైపు అడుగులు వేసింది. ఇంతకీ ఆ హీరోయిన్ ఎవరో తెలుసా.. ?

దక్షిణాది సినీప్రియులకు పెద్దగా పరిచయం అవసరంలేని హీరోయిన్.. తెలుగులో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. తనే హీరోయిన్ రాశీ కన్నా. ఊహలు గుసగుసలాడే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. తొలి చిత్రంతోనే భారీ విజయాన్ని అందుకున్న రాశీ ఖన్నా.. ఆ తర్వాత ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించింది. తెలుగులో స్టార్ హీరోల సరసన నటించిన స్టార్ డమ్ అందుకోలేదు. ఇన్నాళ్లు తెలుగులో అలరించిన రాశీ ఖన్నా ప్రస్తుతం హిందీలో వరుస సినిమాలు చేస్తుంది. ఇటీవల ది సబర్మతి రిపోర్ట్ సినిమాతో హిందీ సినీప్రియులను ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ మూవీ ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ జీ5లో స్ట్రీమింగ్ అవుతుంది. నిజానికి రాశీ ఖన్నా ఐఏఎస్ కావాలనుకుందట. కానీ జరగలేదట. మధ్య తరగతి కుటుంబాల్లో పెరిగేవారు మంచి సేఫ్టీ ఉద్యోగం కావాలనుకుంటారని.. అందుకే తను కూడా ఐఏఎస్ కావాలనుకున్నానని.. కానీ హీరోయిన్ అయినట్లు తెలిపింది.





# యాక్షన్ కామెడీ ఎంటర్‌టైనర్..


విశాల్ కథానాయకుడిగా సుందర్ సి దర్శకత్వంలో రూపొందిన చిత్రం'మద గజ రాజా'. ఇటీవలే తమిళంలో విడుదలై ఈ చిత్రం భారీ వసూళ్లను సాధిస్తున్నది. వరలక్ష్మి, అంజలి కథానాయికలుగా నటించారు. ఈ చిత్రాన్ని సత్యకృష్ణ ప్రొడక్షన్స్ తెలుగులో విడుదల చేస్తున్నది. ఈ నెల 31న తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ కానుంది. శనివారం ట్రైలర్‌ను అగ్ర నటుడు వెంకటేష్ విడుదల చేశారు. యాక్షన్, కామెడీ హంగులతో ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంది. ముఖ్యంగా విశాల్, సంతానం మధ్య వచ్చే సన్నివేశాలు చక్కటి హాస్యాన్ని పండించాయి. యాక్షన్ ఘట్టాల్లో విశాల్ పవర్‌ఫుల్‌గా కనిపించారు. అంజలి, వరలక్ష్మి శరత్‌కుమార్ గ్లామర్‌తో మెప్పించారు. కామెడీ ఎంటర్‌టైనర్‌లను తెరకెక్కించడంలో సిద్ధహస్తుడైన దర్శకుడు సుందర్ సి తనదైన శైలిలో ఈ చిత్రాన్ని తెరకెక్కించాడని, ఈ సినిమా తెలుగు ప్రేక్షకులకు కూడా నచ్చుతుందని మేకర్స్ పేర్కొన్నారు. ఈ చిత్రానికి సంగీతం: విజయ్ ఆంటోని, నిర్మాణం: జెమినీ ఫిలిం సర్క్యూట్, తెలుగు రిలీజ్: సత్యకృష్ణన్ ప్రొడక్షన్, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: సుందర్ సి.

# రూ.2 వేల కోట్ల డ్రగ్స్ కేసులో భర్త..
# నటి సన్యాసం డ్రామా అందుకేనా..!

మహా కుంభమేళాలో మాజీ బాలీవుడ్ నటి మమతా కులకర్ణి సన్యాసం తీసుకున్న విషయం
ఉత్తరప్రదేశ్అలహాబాద్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో మాజీ బాలీవుడ్ నటి మమతా కులకర్ణి సన్యాసం తీసుకున్న విషయం తెలిసిందే. జనవరి 24న మహాకుంభమేళాకు వెళ్లిన ఆమె మహామండలేశ్వర్‌గా మారుతున్నట్లు ప్రకటించింది. తన జీవితం దేవుడికి అంకితం ఇస్తూ.. ఇక నుంచి ఆధ్యాత్మిక బాటలో ప్రయాణించాలి అనుకుంటున్నా అంటూ చెప్పుకొచ్చింది. ఈ సందర్భంగా తన పేరును శ్రీ యామై మమతా నందగిరిగా మార్చుకుంది. అయితే మమతా సన్యాసిగా మారడం అనేక అనుమానాలకు దారి తీస్తుంది. తన భర్త మీద.. తన మీద ఉన్న డ్రగ్స్ కేసు నుంచి పూర్తిగా బయటపడడానికే మమతా సన్యాసం నాటకం వేస్తుందని నెటిజన్లు చర్చించుకుంటున్నారు. అయితే మమత ఇప్పటివరకు ఎలాంటి వివాదాల్లో ఇరుక్కుంది అనేది చూసుకుంటే..?

1990లో కరణ్ అర్జున్, క్రాంతివీర్, సబ్‌సే బడా ఖిలాడి, కిస్మత్, నజీబ్ వంటి సినిమాలలో తన గ్లామరస్ రోల్స్‌తో గుర్తింపు తెచ్చుకుంది ఈ నటి. అయితే తన కెరీర్ ఊపందుకుంటున్న సమయంలో అండర్ వరల్డ్ డాన్ చోటా రాజన్‌తో కులకర్ణికి సంబంధం ఉంది అనే వార్తలు బయటకు వచ్చాయి. దీంతో మమతా యాక్టింగ్ కెరీర్ నుంచి దూరంగా విదేశాలకు పారిపోయింది. భారత్ నుంచి వెళ్లిన దాదాపు 16 ఏండ్ల అనంతరం కెన్యాలో 2016లో జరిగిన మాదకద్రవ్యాల అక్రమ రవాణా కేసులో ఆమె పేరు బయటపడింది. రూ. 2000 కోట్ల విలువైన మాదకద్రవ్యాల రాకెట్‌ను మమతా భర్త విక్కీ గోస్వామి నడిపిస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో ఈ కేసులో విక్కీ గోస్వామితో పాటు మమతాను అరెస్ట్ చేశారు కెన్యా పోలీసులు. ఇదే కేసుపై ఇండియాలో కూడా ఆమెపై నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ అయ్యింది. ఈ కేసులో 2017లో బెయిల్ మీద బయటకు వచ్చింది మమతా. ఇండియాలో మమతా కులకర్ణిపై నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ అవ్వగా.. 2020లో ఈ కేసుపై బాంబే హైకోర్టు స్పందిస్తూ.. ఆమెకు మాదకద్రవ్యాల అక్రమ రవాణాతో నేరుగా సంబంధం ఉందని చెప్పడానికి ఆధారాలు లేవని పేర్కొంటూ రెడ్ కార్నర్ నోటీసును కొట్టివేసింది. దీంతో మాదకద్రవ్యాల కేసులో నిర్దోషిగా తేలిన తర్వాత మమతా కులకర్ణి 2024లో భారతదేశానికి తిరిగి వచ్చింది. అయితే తన భర్త విక్కీ గోస్వామి గురించి మీడియా ప్రశ్నించగా.. నాకు అతడికి సంబంధం లేదంటూ.. అతడి నేర కార్యకలాపాల గురించి తెలుసుకున్న తర్వాత అతని నుంచి దూరంగా ఉన్నానని పేర్కొంది. తాజాగా 2025 మహా కుంభమేళలో సన్యాసం పుచ్చుకుని మహామండలేశ్వరుడిగా మారుతున్నట్లు ప్రకటించింది. అయితే మమతా ఇలా మారాడానికి గల కారణం తన మీద ఉన్న కేసులు అని నెటిజన్లు ఆరోపిస్తున్నారు. డ్రగ్స్ కేసు నుంచి తప్పించుకోవడానికే.. సన్యాసిగా మారిందని నెటిజన్లు ఆరోపిస్తున్నారు.





Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com